ప్రజాశక్తి
బుధవారం 12 మార్చి 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

అసెంబ్లీలో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి

జిల్లాకు రెండు సోలార్ విద్యుత్ ప్లాంట్లు

- 'అల్ట్రా మెగా' ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం..
- ఒక్కో ప్లాంటుతో 1000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి
- దొనకొండ, సిఎస్‌పురం మండలాల్లో ఏర్పాటుకు ప్రతిపాదన
- అసెంబ్లీలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి ప్రకటన

3లో

ఎకరాకు రూ.14 వేల నష్టం..!

- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించని ప్రభుత్వం
- మద్దతు ధరకు కొనుగోలు చేయని అధికారులు
- ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకుంటున్న రైతన్నలు
- నష్టాల్లో కూరుకుపోతున్న అన్నదాతలు

రైతులతో మాట్లాడుతున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ఆరుగాలం కష్టించి.. పండించిన పంటకు మద్దతు ధర లేక అన్నదాత నష్టపోతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, మద్దతు ధరకే ధాన్యం కొంటామని హామీలిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో విఫలమైంది. ఫలితంగా రైతులు ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకే తెగనమ్ముకోవాల్సిన 2లో

రైతులను ఆదుకోవాలి

రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జె.జయంతిబాబు

ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ అనే పేరుతో పంట చేతికి వచ్చినప్పుడు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించని కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. జిల్లా యంత్రాంగం పంట నూర్పిళ్ల సమయంలోనే కొనుగోలు కేంద్రాలు తెరిచి.. రైతులను ఆదుకోవాలి.

ఏసీబీ వలలో పరిశ్రమల అధికారి

3లో

ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్
ఉపాస్ హాస్పిటల్స్ రెండవ శాఖ ప్రారంభం
ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్
పేద మరియు మధ్య తరగతి ప్రజలకు
మన ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్ నుండి
డా॥ ఎన్.టి.ఆర్ వైద్య సేవలు ప్రారంభం

అత్యుత్తమ వైద్య సేవలు
✓కార్డియాలజీ ✓నెఫ్రాలజీ ✓కార్డియో థొరాసిక్ సర్జరీ
✓ఆర్థోపెడిక్స్ ✓అనస్థీషియా ✓జెనిటో యూరినరీ సర్జరీ
✓జనరల్ సర్జరీ ✓పీడియాట్రిక్ సర్జరీ ✓ENT (ఈ ఎన్ టీ)
✓న్యూరాలజీ ✓పీడియాట్రిక్స్
✓న్యూరో సర్జరీ ✓పాలీ ట్రామా
24/7 అత్యవసర వైద్య సేవలు
మరింత సమాచారం కొరకు సంప్రదించండి:
7207950541 | 7207950542 | 7207950543
ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
నియర్ బచ్చల బాలయ్య కళ్యాణ మండపం, రైల్వే స్టేషన్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523001

రండి! దర్శించండి !! తరించండి !!!
శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానము
శింగరకొండ, అద్దంకి (మం), బాపట్ల జిల్లా


శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారు
70వ వార్షిక తిరునాళ్ళ మహోత్సవములు
తేది : 12-03-2025 బుధవారం నుండి తేది : 14-03-2025 శుక్రవారం వరకు
ధ్వజారోహణం
తేది : 12-03-2025, బుధవారం
ఉదయం గం. 9.00 లకు
జ్యోతిప్రజ్వలన, పట్టువస్త్ర సమర్పణ
గజవాహన సేవ
సా.గం.6-00 లకు
విశేష పూజా కార్యక్రమములు
తేది : 13-03-2025,గురువారం, ఉ.గం.6.30 ని.లకు
మహాన్యాస రుద్రపూర్వక ఏకాదశ మన్యుసూక్త అభిషేకము
మరియు ఇతర విశేష పూజా కార్యక్రమములు
108 మంది వేదా విద్యార్థులచే వేద పఠనం, స్వస్తి
ఉష్ట్రవాహన సేవ
సా.గం.6-00 లకు
స్వామి వారి దర్శనం - తిరుణాళ్ళ
తేది : 14-03-2025,శుక్రవారం,
ఉ.గం.5.00 ని.లకు
రథోత్సవము సా.గం.6-00 లకు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
ప్రారంభించబడును.
దేవస్థానములో జరుగు రాతిముఖ మండపం పునర్నిర్మాణమునకు
మరియు వివిధ అభివృద్ధి కార్యక్రమములకు భక్తులు సహకరించి
విరివిగా విరాళములు ఇచ్చి స్వామి వారి కృపకుపాత్రులు కాగలరు
జ్యోతి ప్రజ్వలన, పట్టువస్త్ర సమర్పణ :
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్‌శాఖామాత్యులు

సదా స్వామి వారి సేవలో
మదమంచి తిమ్మానాయుడు, M.Sc, L.L.B
సహాయ కమీషనర్ & కార్యనిర్వహణాధికారి

ఎకరాకు రూ.14 వేల నష్టం.!

(మొదటిపేజీ తరువాయి)

పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతులు ఎకరానికి రూ.14 వేల వరకు నష్టపోతున్నారు.

నాగులుప్పలపాడు మండలంలోని కనపర్తి ఎత్తిపోతల పథకం కింద అమ్మనబ్రోలు, కనపర్తి, దాసరి వారిపాలెం, వినోదరా యునిపాలెం, మాచవరం, రాపర్ల, చవటపాలెం, తదితర గ్రామాలకు సంబంధించి మొత్తం సుమారు 4 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. తిమ్మసముద్రం, ముప్పాళ్ళ, ఉప్పుగుండూరు, ఈదుమూడి, మట్టిగుంట తదితర గ్రామాల్లో కొమ్మమూరు కాలువ, పంపింగ్ స్కీమ్, చెరువుల ద్వారా మరో 5 వేల ఎకరాల్లో మాగాణి సాగు చేశారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో ఖరీప్ చివరిలో సాగు చేస్తారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో గత 20 రోజులుగా నూర్పిళ్లు జరుగుతున్నాయి. గతంలో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ద్వారా ధాన్యం మద్దతు ధర రూ.1740కి కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చింది. కానీ రైతులు పండించిన పంటను అమ్ముకుందామంటే కొనుగోలు కేంద్రాలు తెరవలేదు. ఎకరాకు సుమారు 35 నుంచి 40 బస్తాల ధాన్యం దిగుబడి వస్తుంది. నూర్చిన ధాన్యం ఇండ్లలో నిల్వ చేసుకొనే సౌకర్యం లేక.. రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో రైతులు ఆరబోశారు. ఈ స్థితిలో మారిన వాతావరణం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. దీంతో గత్యంతరం లేక రైతులు పండించిన పంటను అయినకాడికి ప్రైవేట్ వ్యాపారులకు తెగనమ్ముకుంటున్నారు. ప్రయివేట్ వ్యాపారులు 75 కేజీల బస్తా రూ.1300 నుండి రూ.1350కు మాత్రమే కొంటున్నారు. దీంతో రైతులు ప్రతి ఎకరాకు సుమారు రూ.14 వేల వరకు నష్టపోవాల్సి వస్తోంది. కొనుగోలు కేంద్రాలు తెరవాలని రైతులు వ్యవసాయ అధికారులను అడిగితే ఖరీప్ కోటా అయిపోయిందని, రబీ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని చెబుతున్నారే తప్ప కొనుగోలు కేంద్రాలు తెరవడం లేదు. దీంతో రైతులు వేలాది రూపాయలు నష్టపోవడమే కాకుండా మానసికంగా కుంగిపోతున్నారు.

రోడ్డుపై ఆరబోసిన ధాన్యం రాశులు

సిపిఎం నేతల ఎదుట ఆవేదన

ప్రజాసమస్యలు తెలుసుకొనేందుకు సిపిఎం చేపట్టిన ప్రజాచైతన్య యాత్ర మంగళవారం మండలంలోని వినోదరాయినిపాలెంలో పర్యటించింది. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను సిపిఎం నేతల దృష్టికి తీసుకొచ్చారు. కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం వల్ల తాము ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. ఫలితంగా ఎకరాకు రూ.14 వేలకు నష్టపోవాల్సి వస్తోంది. వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరిపించి.. పంటను కొనుగోలు చేయించాలని సిపిఎం బృందాన్ని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కె.మాబు మాట్లాడుతూ కనపర్తి ఎత్తిపోతల పథకం కింద రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లేక, నిల్వ చేసుకొనే మార్గం లేక రైతులు పండించిన పంటలను రోడ్లపైన ఆరబెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నం పెట్టే అన్నదాతలను అగౌరవపరిచే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. కనపర్తి ప్రాంతంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఏప్రిల్ నుండి ఏర్పాటు చేస్తామని తప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఖరీప్ చివరలో సాగు చేస్తారని, పంట మొత్తం పూర్తిగా ఇంటికి చేరిందని, ఏప్రిల్ వరకు ఆగే పరిస్థితి లేదని చెప్పారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి.. మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసి.. రైతులను ఆదుకోవాలన్నారు. లేకుంటే రైతులను సమీకరించి చేపట్టే ఆందోళనకు ప్రభుత్వమే భాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జె.జయంతిబాబు, సిపిఎం నాయకులు జి.బసవపున్నయ్య, యు.వెంకటేశ్వర్లు, రావెళ్ళ వెంకట్రావు, కొనికి కోటేశ్వరరావు, చేరుకూరి వాసు, రామదాసు, చలంచర్ల ఏసు, వేణు, వంశీ ఉన్నారు.

గత్యంతరం లేక నష్టపోయా..

నేను నాలుగు ఎకరాల్లో 1262 రకం సాగు చేశా.. ఎకరానికి 35 బస్తాలు దాకా దిగుబడి వచ్చింది.. దాచుకునేందుకు మార్గం లేక, కొనుగోలు కేంద్రం లేక.. రోడ్డుపై ఆరబెట్టి దళారులు అడిగిన రూ.1370కే ధాన్యం అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో నాలుగు ఎకరాలకు రూ.56 వేల వరకు నష్టపోయా..

- ఘట్టమనేని బసవయ్య, రైతు, వినోదరాయినిపాలెం

ఆనందం ఆవిరైంది

నేను పది ఎకరాల్లో వరి సాగు చేశారు.. దిగుబడి ఎకరానికి 40 బస్తాలు వరకు రావడంతో ఆనందించా.. ధరలు చూసేసరికి ఆ ఆనందం ఆవిరైపోయింది. ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయనందున రూ.లక్షా ముప్పై వేల వరకు నష్టపోవాల్సి వస్తోంది.

- దొడ్డా రాజమ్మ, మాజీ సర్పంచ్, వినోదరాయినిపాలెం

తెగుళ్లు సోకి దిగుబడి తగ్గింది..

తాను నాలుగు ఎకరాల్లో సాగు చేశా.. పంట బాగా ఏపుగా ఉన్న సమయంలో తెగుళ్లు సోకి దిగుబడి బాగా తగ్గింది. మద్దతు ధర ప్రకారం అమ్మితే కొంతమేరైనా ఆదాయం వస్తుందని ఆశించా.. కానీ కొనుగోలు కేంద్రం ఏర్పాటు లేక దళారులిచ్చే తక్కువ ధరతో నష్టాలు తప్పడం లేదు. వెంటనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి.. ఆదుకోవాలి.

- నడిపినేని రామారావు, వినోదరాయినిపాలెం

నోటీసు

OR-21,R-54(1A)

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No: 08/2022

IN

A.R.C. No: 60/2014

మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ ఒంగోలు, రిప్రజెంటెడ్ బై బ్రాంచ్ మేనేజర్
శ్రీ కె నాగేశ్వరరావు .... డి.హెచ్.ఆర్.
మరియు
1.ఆర్. ప్రదీప్ కుమార్ మరియు వగైరాలు ..... జె.డి.ఆర్.లు

To,
J.D.R-3)
అల్లు శివరామకృష్ణారెడ్డి
S/o. నాగిరెడ్డి, R/o. D.No:10-104-5-1,
జవహర్ నగర్ కాలనీ, మార్కాపురం,
ప్రకాశం జిల్లా.

పై ఇ.పి లో డి.హెచ్.ఆర్ షెడ్యూలు దాఖలా ఆస్తిని జప్తుచేసి వేలం వేయమని కోరగా కోర్టు వారు మీకు Order 21 Rule 54(1A) నోటీసు నిమిత్తం తేది 26-03-2025కి వాయిదా వేసినారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని.లకు మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వార కాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల పైకోర్టు వారికి తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుపుటమైనది.

వాయిదా తేది : 26-03-2025.

ఇట్లు:
వి.శ్రీనివాసరావు,
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది,
మార్కాపురం

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA

O.S.No. 448/2022

Singamreddy Sujatha W/o Ponnapureddy Chandra Sekhar Reddy, D/o Singamreddy Rama Krishna Redddy, Hindu, aged about 56 years, Housewife, resident of D.No. 11/397-44, K.V.R. Colony, Mydukur Road, Proddatur Town, Kadapa Dist. **...Plaintiff**

Vs

Singamreddy Karunakar Reddy, S/o Late Singareddy Rama Krishna Reddy, Business, residing at near Saibaba Temple, Markapuram Village and Mandal, Prakasam District.

...Defendant No.3

SUMMONS

పై కేసులోని వాది, 3వ ప్రతివాది అయిన మీ పైన షెడ్యూల్ దాఖాల ఆస్తిని 5 భాగాలుగా డివైడ్ చేసి ఒక భాగం వాదికి ఇప్పించమని బాగా పరిష్కారాల కొరకు పై నెంబర్ దావాను పై కోర్ట్ నందు దాఖలు చేసియున్నాడు. ఇందు విషమమై మీకు ఆక్షేపణలున్న యెడల పై కోర్టు నందు 20.03.2025 వ తేదిన ఉదయం 10.30 ని॥లకు కుద్దున గాని, వకీలు ద్వార గాని పై కోర్ట్ నందు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను,లేని ఎడల సదరు విషయమై పరోక్షముగా విచారించి తీర్మాణము చేయుదరని "తెలియజేయడమైనది.

వాయిదా : 20.03.2025

//కోర్ట్ వారి ఉత్తర్వు మేరకు//

T.C. KHADARAIAH
Advocate for Plaintiff
Kadapa City & District.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA

I.A.No. 248/2022

O.S.No. 448/2022

Singamreddy Sujatha W/o Ponnapureddy Chandra Sekhar Reddy, D/o Singamreddy Rama Krishna Redddy, Hindu, aged about 56 years, Housewife, resident of D.No. 11/397-44, K.V.R. Colony, Mydukur Road, Proddatur Town, Kadapa Dist. **...Petitioner**

Vs

Singamreddy Karunakar Reddy, S/o Late Singareddy Rama Krishna Reddy, Business, residing at near Saibaba Temple, Markapuram Village and Mandal, Prakasam District.

...Respondent No.3

నోటీసు

పై కేసులోని వాది, 3వ రెస్పాండెంట్ అయిన మీ పైన షెడ్యూల్ దాఖాల ఆస్తిని 5 భాగాలుగా డివైడ్ చేసి ఒక భాగం వాదికి ఇప్పించమని బాగా పరిష్కారాల కొరకు పై నెంబర్ పిటిషను పై కోర్ట్ నందు దాఖలు చేసియున్నాడు. ఇందు విషమమై మీకు ఆక్షేపణలున్న యెడల పై కోర్టు నందు 20.03.2025 వ తేదిన ఉదయం 10.30 ని॥లకు కుద్దున గాని, వకీలు ద్వార గాని పై కోర్ట్ నందు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను,లేని ఎడల సదరు విషయమై పరోక్షముగా విచారించి తీర్మాణము చేయుదరని "తెలియజేయడమైనది.

వాయిదా : 20.03.2025

//కోర్ట్ వారి ఉత్తర్వు మేరకు//

T.C. KHADARAIAH
Advocate for Petitioner
Kadapa City & District.

Notice Under Order 5,Rule 1&5 of C.P.C

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.126/2022

గెనికల ప్రసన్న ... వాది
Vs
అన్నపురెడ్డి నారాయణరెడ్డి ... ప్రతివాది

ప్రతివాది :
అన్నపురెడ్డి నారాయణరెడ్డి తండ్రి లేట్ వెంకటరెడ్డి,
R/o సందువారిపాలెం, దర్శిటౌన్, దర్శిమండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరున వాది మీపై దావా పరిహార నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ:03-04-2025నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని పైకోర్టువారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియచేసుకోనగలరు. లేనియెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 03-04-2025

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాదితరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్: 9032270354

Notice Under Order 5,Rule 1&5 of C.P.C

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.242/2023

వూట్ల వెంకటేశ్వర్లు ... వాది
Vs
మాకినేని శ్రీనివాసరావు ... ప్రతివాది

ప్రతివాది :
మాకినేని శ్రీనివాసరావు
తండ్రి సీతారామాంజనేయులు
R/o సర్కిల్ ఇన్స్పెక్టర్, డిస్ట్రిక్ట్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (DPTC), కొత్త మామిడిపాలెం డొంక,
ఒంగోలుటౌన్, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున వాది మీపై దావా పరిహార నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ:19-03-2025నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30గంటలకు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని పైకోర్టువారి ఎదుట హాజరై నీఆక్షేపణలు తెలియచేసుకోనగలరు. లేనియెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 19-03-2025

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాదితరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్: 9032270354

Notice Under Order 5,Rule 1&5 of C.P.C

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.95/2022

అనుముల కిరణ్ కుమార్ ... వాది
Vs
శీలం ప్రసాద్ .. ప్రతివాది

ప్రతివాది :
శీలం ప్రసాద్ తండ్రి జాలయ్య,
R/o సీనియర్ అసిస్టెంట్, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీస్, సంతమాగులూరు విలేజ్,
సంతమాగులూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున వాది మీపై దావా పరిహార నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ:17-03-2025నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరై నీఆక్షేపణలు తెలియచేసుకోనగలరు. లేని యెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 17-03-2025

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాదితరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్: 9032270354

CHANGE OF NAME

I, **CHINNA VENKATA SWAMY REDDY** (Old Name), **S/o BALA VENKATA KRISHNA REDDY,** resident of D.No. 2-25, Sathyavathipeta, Karlapalem Mandal, Baptla District (A.P)-522111. I have changed my name from **CHINNA VENKATA SWAMY REDDY** (Old Name) to **BALA CHINNA VENKATA SWAMY REDDY** (New Name). Henceforth, I will be called and known as **BALA CHINNA VENKATA SWAMY REDDY** for all purposes.

Notice Under Order 5,Rule 1&5 of C.P.C

శ్రీదరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.100/2022

అనుముల వెంకటేశ్వర్లు ...వాది
Vs
శీలం ప్రసాద్ .. ప్రతివాది

ప్రతివాది :
శీలం ప్రసాద్ తండ్రి జాలయ్య,
R/o సీనియర్ అసిస్టెంట్, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీస్, సంతమాగులూరు విలేజ్,
సంతమాగులూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున వాది మీపై దావా పరిహార నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ:26-03-2025నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజుఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని పైకోర్టువారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియ చేసుకోనగలరు. లేనియెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 26-03-2025

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాదితరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్: 9032270354

మహారాజశ్రీ ఒంగోలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం.221/2023

మధ్యలో :
కెనరా బ్యాంక్, యస్.యం.ఇ. బ్రాంచ్, ఒంగోలు,
రిప్రజెంటెండ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ..వాది
మరియు
మెసర్స్ శ్రీ సాయిరామ్ సంఘం,
రిప్రజెంటెండ్ బై ఫస్ట్ లీడర్,
దువ్వూరి గీతాంజలి, మరియు 9 మంది
...ప్రతివాదులు

టు :-
1)మెసర్స్ శ్రీ సాయిరామ్ సంఘం,(1వ ప్రతివాది)
రిప్రజెంటెండ్ బై ఫస్ట్ లీడర్,
దువ్వూరి గీతాంజలి, భర్త నాగేశ్వరరావు,
ఇందిరా కాలనీ, అంబేద్కర్ భవన్ దగ్గర,
ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.
2)జి.కోటమ్మ, భర్త తిరుపతయ్య,(4వ ప్రతివాది)
బాలాజీనగర్, 2వ లైను, యన్.జి.ఓ.హోం దగ్గర,
ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.
3)కె.సుభాషిణి, భర్త కాంతారావు,(8వ ప్రతివాది)
అంబేద్కర్ భవన్ దగ్గర, ఒంగోలు టౌన్,
ప్రకాశం జిల్లా.

పై నంబరు దావాలో 1,4,8వ ప్రతివాదులు అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా దావా సమన్లు పంపిననూ, వాటిని తీసుకొననందున కోర్టువారు మీకు దావా సమన్లు జారీచేయు నిమిత్తము తేది:15-04-2025న వాయిదా వేసి, సదరు వాయిదాను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయముగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు. లేనియెడల కోర్టువారుమీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 15-04-2025.

ఇట్లు
సి.బలవర్ధిరాజు, M.B.A., LL.B.,
జె.అనిల్ కుమార్, M.A., LL.B.,
వాది తరఫున న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

వైసీపీ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం ప్రధాన కార్యదర్శిగా
డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైసీపీ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం ప్రధాన కార్యదర్శిగా శింగరాయకొండకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి నియమతులయ్యారు. ఆయనను మంగళవారం మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డికి, ఒంగోలు పార్లమెంటు ఇంచార్జి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, రాజ్యసభ సభ్యులు వై.వి సుబ్బారెడ్డికి పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకష్ణారెడ్డికి, రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు వై.ఈశ్వర్ ప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఏసీబీ వలలో పరిశ్రమల అధికారి

పీఎంఈజీపీ లోను మంజూరుకు లంచం డిమాండ్

రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

ఏసీబీకి పట్టుబడిన పరిశ్రమల అధికారి

ప్రజాశక్తి-అద్దంకి

లోను మంజూరు చేయడానికి లబ్ధిదారుల నుంచి లంచం డిమాండ్ చేసిన పరిశ్రమల ప్రోత్సాహక అధికారి తన్నీరు ఉమా శంకర్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద సంతమాగులూరు గ్రామంలో డైరీ ఫామ్ ఏర్పాటు చేసుకునే ఉద్దేశంతో రెండు లక్షల బ్యాంకు రుణం కోసం వీర్ల రమేష్ బాబు పిఎంఈజిపి వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్నారు. వీరితోపాటు అద్దంకి పట్టణానికి చెందిన మరొకరు కూడా అదేవిధంగా దరఖాస్తు చేసుకున్నారు. అయితే దరఖాస్తులను ప్రాసెస్ చేయడానికి బాపట్ల జిల్లా పరిశ్రమల కేంద్రం పరిశ్రమల ప్రోత్సాహక అధికారి తన్నీరు ఉమా శంకర్ ఒక్కొక్క దరఖాసుదారుడు నుంచి రూ.20 వేలు చొప్పున మొత్తం రూ.40 వేలు డిమాండ్ చేయగా వీరికి లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక అధికారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని కెఅండ్‌కె కన్సల్టెన్సీ ఆఫీసు వద్ద మంగళవారం కమ్మ కిషోర్ బాబు అనే ప్రైవేటు వ్యక్తి ద్వారా ఉమా శంకర్ లంచం డబ్బులు తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని బుధవారం విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరుస్తామని ఏసీబీ ఉన్నతాధికారి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే ఏసీబీ జిల్లా అధికారులకు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కానీ మొబైల్ 94404 40057 ద్వారా తెలియజేయాలని కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శింగరాయకొండ మండలంలోని కనుమళ్ల గ్రామంలో మంగళవారం ఓ జామాయిల్ తోటలో మృతదేహాన్ని గుర్తించిన తోట యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ బి.మహేంద్ర మృతదేహాన్ని పరిశీలించి అక్కడ మద్యంలో గుళికల మందు కలుపుకొని తాగిన ఆనవాళ్లు గుర్తించారు. ఒళ్లంతా నల్లగా మారడంతో వారం క్రితమే మృతి చెంది ఉండవచ్చని అనుమానిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు.

6ఎ కేసు నమోదు

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి మండలంలోని చింతపాలెం చౌకధరల దుకాణం-3పై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ శివరామకృష్ణయ్య దాడి చేశారు. సరుకుల్లో వ్యత్యాసం ఉండటంతో డీలరు బెల్లం స్వాతిపై 6ఎ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో విఆర్ఓ మాధురి పాల్గొన్నారు.

బీసీలపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

ప్రజాశక్తి-రేపల్లె

బీసీలపై అక్రమ కేసులను ఎత్తివేయాలని బాపట్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘ యువజన అధ్యక్షులు పచ్చపట్ల గంగరాజు డీఎస్పీ ఆవుల శ్రీనివాస్ రావును కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. బీసీలు టిడిపికి ఓటు బ్యాంక్ అని వారిని అణిచివేయాలని దుర్మార్గపు ఆలోచనతో బీసీలపై కక్ష కట్టి అక్రమ కేసులు బనాయించి వారిని బెదిరింపులకు పాల్పడి ఎన్నో ఇబ్బందులకు గురి చేసిందన్నారు. సోమవారం రేపల్లె డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఆవుల శ్రీనివాస్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సత్కరించారు. బీసీలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని కోరారు. ఆయన వెంట బీసీ యువజన జాయింట్ సెక్రెటరీ బడుగు రాకేష్, దామర్ల ఫణి ఉన్నారు.

ఫీజు కట్టకపోతే.. క్లాసులో నిలబెడతారా..?

ఏపీ చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ బత్తుల పద్మావతి

భాష్యం, శ్రీ చైతన్య స్కూల్స్‌లో ఆకస్మిక తనిఖీ

విద్యార్థులతో మాట్లాడుతున్న పద్మావతి

ప్రజాశక్తి-చీరాల

ఫీజులు కట్టలేదని హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను క్లాస్ రూమ్‌లో నిలబెడుతున్న సంఘటనలపై ఏపీ చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ బత్తుల పద్మావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు చేపడతామని ఆమె హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని భాష్యం హైస్కూల్, శ్రీ చైతన్య హై స్కూల్‌లో చీరాల ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వర రావుతో కలిసి తనిఖీ చేశారు. స్కూల్ ఆవరణంలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలేదని, బాత్రూమ్స్‌కి డోర్స్ లేవని, ఫీజులు కట్టని విద్యార్థులను క్లాసులో నిలబెడుతున్నట్లు పలు విషయాలు గురించి విద్యార్థుల ద్వారా స్వయంగా తెలుసుకున్నారు. ఫీజు విషయం తల్లిదండ్రులతో మాత్రమే మాట్లాడాలన్నారు. ప్రతి క్లాస్ రూమ్ వద్ద చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ను బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు కొట్టినట్లు తెలిస్తే ఆ స్కూలు యాజమాన్యంపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఆమె ఏకాంతంగా వారితో మాట్లాడి పలు సమస్యలను తెలుసుకున్నారు.

గూడేల్లో తాగునీటి సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

చెంచు గిరిజన గూడేల్లో తాగునీటి సమస్యలు పరిష్కరించడంతో పాటు ఉపాధి పనులను ప్రారంభించాలని కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు ఆశీర్వాదం తెలిపారు. మంగళవారం ఆయన నంది గూడెం సందర్శించారు. అక్కడి చెంచు గిరిజనులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచు గిరిజనులు మిర్చి, మొక్కజొన్న, పొగాకు తదితర పంటలు వేశారని తెలిపారు. సకాలంలో నీళ్లు లేకపోవడంతో చేతికి రాలేదని చెప్పారు. నందిగూడెం పరిధిలో ఎర్ర గురవ బోరు చెడిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బోరును రిపేరు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంఘం సంఘం అధ్యక్షులు కుడుముల పి.గాబ్రెల్, కె.సాత్విక్, ఎస్.పుల్లయ్య, వెంకటేశం, గురవయ్య పాల్గొన్నారు.

షటిల్ క్రీడాకారులకు సన్మానం

ప్రజాశక్తి-చీరాల

జాతీయస్థాయి షటిల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను స్థానిక ఇండోర్ షటిల్ కోర్టులో మంగళవారం అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ హనుమాన్, డాక్టర్ బాబురావు, రమేష్ మాట్లాడుతూ చీరాల ప్రాంతం క్రీడాకారులకు కొదవ లేదన్నారు. జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారని ప్రశంసించారు. 40 సంవత్సరాలుగా జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అవార్డులు అందుకున్న నాగేశ్వరరావు ఆదర్శమని అన్నారు. ఈ నెలలో గోవాలో జరగనున్న జాతీయస్థాయి టోర్నమెంటుకు ఎంపికైన సీనియర్ క్రీడాకారుడు తుపాకుల నాగేశ్వరరావు, సుహాసిని, అంకాలు, సుమన్, కిరణ్మయిలను ఘనంగా సన్మానించారు. సుహాసినికి ఒకటో షటిల్ కోర్టు రూ.5 వేల నగదు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు శ్రీనివాస్ మూర్తి, బట్ట మోహన్ రావు, కేదార్నాథ్, సత్యనారాయణ, నాగరాజు, వీర నాగేశ్వరరావు, రాయుడు, దాసు తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సురేష్

యువత పోరును జయప్రదం చేయాలి

మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు కూటమి ప్రభు త్వంపై పోరాటాలు చేస్తూనే ఉంటామని వైసీపీ కొండేపి నియోజకవర్గ ఇన్చార్జి ఆదిమూలపు సురేష్ అన్నారు. మంగళవారం శింగరాయకొండలోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం యువతను మోసం చేసిందన్నారు. ఒంగోలులో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్కే సుల్తాన్, రాష్ట్ర నాయకులు బొట్ల రామారావు, పుట్ట వెంకట్రావు, చింతపల్లి హరిబాబు, పొన్నలూరు జడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, శింగరాయకొండ ఎంపీపీ కట్టా శోభారాణి, చుక్కా కిరణ్ కుమార్, ఎస్కే సలీం, ఎస్కే కరీం, యనమల మాధవి, రాపూరి ప్రభావతి పాల్గొన్నారు.

21న ఉపాధి పనులపై ప్రజావేదిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం ఎంపీడీవో కార్యాలయంలో 21న ఉపాధి పనులపై ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బండారు శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ పాటికే పాలుట్ల తాండా, కాశికుంట తాండా, బోయలపల్లి, అమానుగుడిపాడు, కొలుకుల గ్రామాల్లో తనిఖీలను పూర్తి చేసినట్లు తెలిపారు. ఈనెల 12వ తేదీన వాదంపల్లి, 13న తమ్మడపల్లి, నర్సాయిపాలెం, వీరభద్రాపురం, 16వ తేదీన గంగాపాలెం, వెంకటాద్రిపాలెం, 17వ తేదీన గంజివారిపల్లి, గుర్రపుశాల, 20వ తేదీన యర్రగొండపాలెం, మొగుళ్లపల్లి, మిల్లంపల్లి, గోళ్లవిడిపి, గురిజేపల్లి గ్రామాల్లో సామాజిక తనిఖీలు నిర్వహించి 21న మండల స్థాయిలో ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని చిన్నదోర్నాల, జమ్మిదోర్నాల గ్రామాలలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ఈ పంట రబీ 2024 కింద నమోదు చేసుకొన్న రైతుల జాబితాలను రైతు సేవా కేంద్రాలలో సోషల్ ఆడిట్ కోసం ప్రచురణ చేసినట్లు తెలిపారు. రైతులు ఏమైనా సందేహాలు ఉంటే ఫిర్యాదు చేయాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద సన్న, చిన్న కారు రైతులకు 50 శాతం రాయితీపై ట్రాక్టర్ పరికరాలు, తైవాన్ పంపులు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో చైతన్య కుమార్, వీఏఏ రాజేంద్ర ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

అర్ధవీడు: పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం అర్ధవీడు మండలంలోని రంగాపురం, యాచవరం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఎస్కే మహమ్మద్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఈ పంట జాబితాలను ప్రదర్శించి గ్రామసభలను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో పంట నమోదు చేసుకున్న రైతుల వివరాలను చదివి వినిపించడం జరుగుతుందన్నారు. జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే 19వ తేదీలోపు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. రంగాపురం గ్రామంలో ఈ పంట ముసాయిదా జాబితాను చదివి వినిపించారు. రైతులు విస్తీర్ణం సర్వేనెంబరు వంటి వివరాలు చూసుకొని ఏదైనా మార్పులు ఉన్నట్లయితే సరి చేసుకోవాలని సూచించారు. తర్వాత పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పంటలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ శేషగిరి, ఎంపీఈఓ కవిత, రైతులు పాల్గొన్నారు.

కారంచేడు: ఈ పంట ముసాయిదాలో తప్పులు ఉంటే రైతు సేవ కేంద్రాల వద్ద సరిచేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్.మోహన్ రావు తెలిపారు. మండలంలోని పోతినవారిపాలెం, తిమ్మిడితపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ కారంచేడు మండలంలోని పంట నమోదుకి సంబంధించి అన్ని రైతు సేవకేంద్రాలలో ఈ పంట ముసయిదా జాబితా ప్రకటించినట్లు తెలిపారు. 13 నుంచి 18వ తేదీ వరకు అభ్యంతరాలుంటే తెలియజేయాలన్నారు. కారంచేడు మండలంలో ఎంపిక కాబడిన పిఎసిఎస్‌లలో నాణ్యత ప్రమాణాలకు లోబడి శనగలు కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఎవరు తక్కువ ధరకు అమ్ముకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.సుధీర్ బాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న నట్టే సుబ్బారావు

సుబ్బారావు ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-మద్దిపాడు

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ చైర్మన్‌గా మద్దిపాడుకు చెందిన సీనియర్ నాయకులు నట్టే సుబ్బారావును పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు మంగళవారం విజయవాడలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నట్టే సుబ్బారావు మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని కష్టపడి పని చేసే వారికి ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందని అన్నారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల, జిల్లా అధ్యక్షులు ఎస్కే సైదా, నియోజకవర్గ ఇన్చార్జి పాలపర్తి విజేష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఓబిసి చైర్మన్ శొంఠి నాగరాజు ఆధ్వర్యంలో నేషనల్ ఓబీసీ చైర్మన్ కెప్టెన్ అజయ్ సింగ్ సమక్షంలో జిల్లా ఓబీసీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశానని తెలిపారు. ఈ సందర్భంగా నట్టే సుబ్బారావుకు మండల అధ్యక్షులు కొలిజేటి గురుబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సత్కారం

ప్రజాశక్తి- చీరాల

జాతీయ స్థాయి షటిల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను స్థానిక ఇండోర్ షటిల్ కోర్టులో అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకష్ణ హనుమాన్, డాక్టర్ బాబూరావు, రమేష్ మాట్లాడుతూ చీరాల ప్రాంతంలో క్రీడాకారులకు కొదువ లేదన్నారు. ఇక్కడి క్రీడాకారులు జాతీయస్థాయిలో అనేక అవార్డులు సొంతం చేసుకున్నారని ప్రశంసించారు. వారిలో 40 సంవత్సరాలుగా జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అవార్డులు అందుకున్న నాగేశ్వరరావు అభినందనీయుడని తెలిపారు. అనంతరం త్వరలో గోవాలో జరగనున్న జాతీయస్థాయి టోర్నమెంటుకు ఎంపికైన సీనియర్ క్రీడాకారుడు తుపాకుల నాగేశ్వరరావు, సుహాసిని, అంకాలు, సుమన్, కిరణ్మయిని ఘనంగా సన్మానించారు. సుహాసినికి రూ.5వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు శ్రీనివాస్‌మూర్తి, బట్ట మోహన్ రావు, కేదార్నాథ్, సత్యనారాయణ, నాగరాజు, వీర నాగేశ్వరరావు, రాయుడు, దాసు తదితరులు పాల్గొన్నారు. .

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-చెరుకుపల్లి : విద్యార్థులు చెడు అవాటు్లకు దూరంగా ఉండాలని ఎస్ఐ అనీల్ కుమార్ తెలిపారు. స్థానిక గూడవల్లి ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో చదువుతున్న విద్యార్థులకు బైక్ రైడింగ్, హెల్మెట్ ఉపయోగం, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ భవిష్యత్తును అత్యుత్తమంగా తీర్చిదిద్దే కాలేజీ వయసులో విద్యార్థులు సక్రమంగా విద్యనభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల : ఆహార పదార్థాల కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ కలకండ ప్రవీణ్ కుమార్ తెలిపారు. స్థానిక ఆహార భద్రత శిక్షణా కార్యాలయంలో హోటల్ వ్యాపారులకు ఆహార భద్రతపై మంగళవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వినియోగ దారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. లేనిపక్షంలో అపరాధ రుసుము విధిస్తామని తెలిపారు. జిల్లా ఆహార భద్రత అధికారి దేవరాజు మాట్లాడుతూ కల్తీ ఆహారం ద్వారా ఏ వ్యక్తికైనా ప్రాణహాని జరిగితే రూ.10 లక్షల జరిమానా విధిస్తారని తెలిపారు. ఆహార పదార్థాల అమ్మకాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు చదలవాడ హరిబాబు , జిల్లా ఆహార భద్రత అధికారి ప్రణీత్, నవీన్, గోపి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పంటలు పరిశీలన

ప్రజాశక్తి - పంగులూరు : రైతులు వ్యవసాయంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించడం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చని ఎ.డి. సుబ్బారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కస్యాపురం, రేణింగవరం గ్రామాల్లో రైతులు సాగుచేసిన మొక్కజొన్న, బర్లీ పొగాకు పంటలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఐ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయాలన్నారు. తద్వారా పెట్టుబడులు బాగా తగ్గించుకొని లాభాలు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది కె. శివాని, నాయకులు దూళిపాళ్ల నారాయణస్వామి పాల్గొన్నారు.

ఆదివాసి ఎరుకల సంఘం

జిల్లా అధ్యక్షుడిగా ధనకోటేశ్వరరావు

ప్రజాశక్తి- వేమూరు

ఆదివాసి ఎరుకల సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షుడిగా ఇట్టా ధన కోటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు కమిటీ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ శంకరరావు చేతులమీదుగా కోటేశ్వరరావు మంగళవారం నియామక పత్రాన్ని అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన ఎరుకల సంఘం సభ్యులందరికీ కోటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరుకల జాతి అభివృద్ధి కోసం తన శాయశక్తుల కషి చేస్తానన్నారు. ఆదివాసి తెగ మూలపురుషుడైన ఏకలవ్యుడి విగ్రహాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గరిక శ్రీనుతో పలువురు ధన కోటేశ్వరరావును అభినందించారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా చైతన్య యాత్ర

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండయ్య

ప్రజాశక్తి బాపట్ల

ప్రజా చైతన్య యాత్ర ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండయ్య తెలిపారు. పట్టణంలోని ఉప్పరపాలెంలో సిపిఎం నాయకులు ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచడం లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే సిపిఎం ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తోందన్నారు. ప్రధానంగా బాపట్ల పట్టణంలో మురుగునీటిపారుదల లేకపోవడంతో ప్రజలను దోమల వెంటాడుతుందన్నారు. దోమల నిర్మూలనకు అవసరమైన చర్యలు పురపాలక సంఘం చేపట్టేందుకు అవసరమైన ప్రజా పోరు కొన సాగించాలన్నారు. ప్రజల చైతన్యంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి ప్రభుత్వం దష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. పట్టణంలో ఈ నెల 16 వరకు ప్రజా చైతన్య యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. సమస్యలపై ముద్రించిన

ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం నాయకులు

చీరాలలో కాలనీవాసులతో మాట్లాడుతున్న బాబూరావు

కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, కె. నాగేశ్వరరావు, ఉప్పరపాలెం శాఖ సభ్యులు అశోద రంగారెడ్డి ,రాజు వెంకటరెడ్డి, సిఐటియు నాయకులు శరత్, మహిళా పార్టీ జిల్లా నాయకురాలు సుభాషిణి, సిపిఎం సానుభూతిపరులు పాల్గొన్నారు.

చీరాల : చీరాల పట్టణ పరిధిలోని 31వ వార్డు రోశయ్య కాలనీలో దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం చీరాల ఏరియా కమిటీ కార్యదర్శి ఎన్. బాబూరావు డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలపై ప్రజాపోరు యాత్రలో భాగంగా సిపిఎం బృందం రోశయ్య కాలనీని మంగళవారం సందర్శించింది. కాలనీలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం నిర్మించిన ఇళ్ల శిథిలావస్థలు చేరి కూలిపోయే స్థితిలో ఉందన్నారు. దీంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ల దీస్తున్నట్లు తెలిపారు. డ్రైనేజీని పారుదల సౌకర్యం లేక పోవడంతో నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భగవాన్‌దాస్,ఎల్. జయరాజు, కె.రాంబాబు పి. ఏసుపాదం పాల్గొన్నారు.

మరో మంచినీటి చెరువును ఏర్పాటు చేయాలి

బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ

ప్రజాశక్తి -బాపట్ల

బాపట్ల పట్టణంలో పెరుగుతున్న జనాభా నీటి అవసరాలు అను గుణంగా నీరు సరఫరా చేసేందుకు 100 ఎకరాల్లో మరో చెరువు నిర్మించాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కోరారు. శాసనసభ సమావేశాల్లో మంగళవారం ఆయన మాట్లాడారు. పట్టణంలో మంచినీటి అవసరాలకు మరో చెరువు అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. 1980లో 25వేల పట్టణ జనాభా తాగునీటి అవసరాలకు తగ్గట్టు అప్పట్లో చెరువును ఏర్పాటును చేసినట్లు తెలిపారు. ఇప్పుడు పట్టణ జనాభా లక్ష ఇరవై వేలకు చేరినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పెరిగిన జనాభా నీటి అవసరాల దష్ట్యా మరో 100 ఎకరాల్లో మంచినీటి చెరువును ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పట్టణ ప్రజలకు ఒక్కొక్కరికి 165 లీటర్లు పంపిణీ చేయాల్సి ఉండగా కేవలం 65 లీటర్లు మాత్రమే సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. తాగునీటి అవసరాన్ని గుర్తించి 2014 నుంచి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

19 వరకు అధికారంలో ఉన్న టిడిపి అధినాయకత్వం ఇక్కడ చెరువు ఏర్పాటుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అంతేకాక ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాపట్లలో మరో మంచినీటి చెరువు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వీటి దష్ట్యా బాపట్లలో మరో వంద ఎకరాల్లో మంచినీటి చెరువును ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ శాసనసభలో సభ దృష్టికి తెచ్చారు.

విరాళం అందజేస్తున్న దాతలు

'దేవాంగ భవన్'కు రూ. రెండు లక్షల విరాళం

ప్రజాశక్తి - వేటపాలెం

మండల పరిధిలోని దేవాంగపురిలో నిర్మిస్తున్న దేవాంగ భవన్‌కు బట్ట మోహన్‌రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ తరపున రెండు లక్షల రూపా యల విరాళాన్ని మంగళవారం అంద జేశారు. దేవాంగపురిలోని శివాల యంలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రస్ట్ అధినేతలు బట్ట మోహన్ రావు, పుష్పవల్లి, జ్యోతిర్మయి దేవాంగ సమితి వారికి రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బట్ట మోహన్‌రావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మంగళ, శనివారాల్లో పేదలకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు చదువుకు నేందుకు చేయూత నందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు ప్రొఫెసర్ రవిబాబు, శేఖర్, బీరక పరమేష్, సజ్జ శ్రీనివాసరావు, నాసిక కోటేశ్వరరావు,గుత్తి పరంజ్యోతి, పుట్టమరాజు సీతారామయ్య, రోహిణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫిషింగ్ హార్బర్ నిర్మాణంపై స్పష్టత ఇవ్వాలి

చీరాల ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

చీరాల తీర ప్రాంతంలో మత్స్యకారులు ఎక్కువ మంది నివసిస్తున్నారని వారి చిరకాల కోరిక ఫిషింగ్ హార్బర్ అని ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య తెలిపారు. హార్బర్ నిర్మాణం ఎప్పుడు చేపడతారని ఎమ్మెల్యే కొండయ్య ప్రశ్నోత్తర సమయంలో అసెంబ్లీలో ప్రశ్నించారు. శాసనసభ సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. సముద్రంలో వేటకు వెళ్లి జీవనం సాగిస్తున్న మత్స్యకారులు ఏళ్ల తరబడి ఎంతగానో ఎదురు చూస్తున్నా ఫిషింగ్ హార్బర్ నిర్మాణం అసలు ఏ దశలో ఉంది? ఎక్కడ ఉంది? ఎప్పుడు పూర్తవుతుంది? ప్రస్తుతం దాని పురోగతి ఏమిటి అని సభ ద్వారా తాను

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. ఫిషింగ్ హార్బర్ నిర్మాణంపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

ప్లాస్టిక్‌ను నిషేధించాలి : కమిషనర్

ప్రజాశక్తి- అద్దంకి

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలా 3వ శనివారం 'స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర' నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర తెలిపారు. అందులో భాగంగా ఈ నెల మూడో శనివారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తి నిషేధం పై థీమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అద్దంకిలో ఈ నెల 16 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. అందులో భాగంగా పట్టణంలోని ప్లాస్టిక్ వస్తువుల హోల్ సేల్ మరియు రిటైల్ అమ్మకందారులతో మంగళవారం సమావేశంనిర్వహించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల మానవాళికి జరిగే అపార నష్టాల గురించి వివరించారు.ఈనెల 16 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను విక్రయిస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధికారులు,వ్యాపారులు పాల్గొన్నారు.

బోనగిరి వెంకటేశ్వర్లుకు ఘన నివాళి

ప్రజాశక్తి-అద్దంకి

ప్రజాశక్తి అద్దంకి నియోజక వర్గ కోఆర్డినేటర్ బోనగిరి విజయకుమార్ తండ్రి వెంకటేశ్వర్లు అనా రోగ్యంతో సోమవారం మృతి చెందాడు. వెంక టేశ్వర్లు మృత దేహాన్ని సిపిఎం సీనియర్ నాయకుడు వై.సిద్దయ్య తదితరులు మంగళవారం సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళు లర్పించిన వారిలో సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మంజుదర్ ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎంఎల్‌వి. ప్రసాదరావు, బ్యూరో ఎస్‌వి. బ్రహ్మం, సిపిఎం అద్దంకి కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు తిరుపతిరెడ్డి, హోమియోపతి వైద్యులు కె.రఘుచంద్, వివిధ దినపత్రికల విలేకర్లు, తదితరులు ఉన్నారు.

వెంకటేశ్వర్లు (ఫైల్)

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఉదయం కాలనీవాసుల జీవనం..

దయనీయం..!

మౌలిక వసతులు కల్పించని ప్రభుత్వం

ఇళ్ల పట్టాల కోసం కాలనీవాసుల ఆందోళన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాజకీయ పలుకుబడి ఉన్నవారికి ఒక తీరుగాను పేదల పట్ల మరో తీరుగాను ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరిస్తుంది. ఒంగోలు నగరంలో గత 30 ఏళ్లకు పైగా నివాసముంటున్న పేదల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంది. తాగునీరు, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వనరులను కల్పించడంలో ప్రభుత్వం నిర్దయగా వ్యవహరిస్తోంది. వివరాలలోకి వెళితే..

ఒంగోలు నగరంలోని కేశవరాజుకుంట రోడ్డులో ఉదయం కాలనీ (రోడ్డు పక్కన) 60 కుటుంబాలు అత్యంత దయనీయంగా గడుపుతున్నాయి. సుమారు 30 ఏళ్ళ క్రితం ఉపాధి కోసం ఇక్కడికి వలస వచ్చిన వారు పాత ఇనుము దుకాణాల్లోనూ, పాత చిత్తు కాగితాల దుకాణాల్లో పనిచేస్తూ 'ఆకతోళ్ల కాలువ'(మురుగు) పక్కన ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని 30 ఏళ్ళుగా జీవనం సాగిస్తున్నారు. అప్పట్లో కాలనీవాసులకు సిపిఎం అండగా నిలిచి అనేక ఉద్యమాలు నిర్వహించడంతో 2008లో డీకే నెంబర్ 12 / 1418 ఆర్ఎస్ 1113 / 08 పేరుతో 32 మంది లబ్దిదారులకు ఇంటి పట్టాలు మంజూరు చేశారు.

రోడ్లు, కుళాయిలు లేక అవస్థలు

అంతర్గత రోడ్ల నిర్మాణానికి 'లేఅవుట్' రూపొందించినా రోడ్ల నిర్మాణం జరగలేదు. తాగునీటికి కుళాయిలు ఏర్పాటు కాలేదు. స్థానికులు దశలవారీ ఆందోళన ఫలితంగా ట్యాంకర్ ద్వారా మూడు రోజులకోసారి తాగునీరు సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం అయిదు, ఆరు రోజులకు ఓసారి ట్యాంకర్ ద్వారా నీరు అందిస్తున్నట్లు తెలుస్తుంది.

స్థలాలపై అక్రమార్కుల కన్ను

ఇదిలా ఉండగా ఆ ప్రాంతంలో స్థలాలకు గిరాకీ పెరగడంతో ఖాళీగా ఉన్న స్థలాలపై కొందరు కన్ను పడింది. రోడ్లకు కేటాయించిన స్థలం తమదంటూ కొందరు స్థానికులపై ఒత్తిడి తెచ్చారు. కాలనీవాసులు అడ్డుకోవడంతో అక్రమార్కులకు ప్రస్తుతం బ్రేక్ పడింది. తాము నివాసముంటున్న గృహాలకు ఇంటి పన్ను నిర్ణయం చేయాలని, కొళాయిలు ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ అధికారులను సంప్రదించగా ఇంటి పన్నులు నిర్ణయించేందుకు తహశీల్దార్ చిరంజీవి ఇచ్చిన ఇంటి పట్టాలు చెల్లవని, ఇంటి పన్నులు వేసేందుకు నిరాకరించినట్లు స్థానికుల ఆరోపణ. 'ఆకతోళ్ల కాలువ' గట్టు చెంతనే నివాసముంటున్న కాలనీ వాసులు పాములు, సంచరించటంతో ఆందోళనకు గురవుతున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని, శాశ్వత ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, నివాసముంటున్న ఇళ్లకు ఇంటి పన్నులు విధించాలని, రోడ్లు, కొళాయి సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

రహదారికి నోచుకోని ఉదయం కాలనీ

సీపీఎం నాయకుల నిరసన

ఉదయం కాలనీ నివాసులకు పన్నులు విధించకపోవడం, కుళాయిల సదుపాయాలు కల్పించకపోవటం, రోడ్లు నిర్మించకపోవడం పట్ల సిపిఎం ఒంగోలు నగర కమిటీ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఆ కాలనీ సందర్శించిన బృందం, కాలనీవాసులకు తక్షణం మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేసింది. లేని పక్షాన ఆందోళన చేపట్టవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

ఉదయం కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలి

ఉదయం కాలనీవాసుల సమస్యలపై, ప్రభుత్వ యంత్రాంగం సత్వరమే స్పందించాలి. ఇంటి పన్నులు నిర్ణయించి, రోడ్లు ఏర్పాటు చేయాలి. తాగునీటి కుళాయిలు, మౌళిక సదుపాయాలు కల్పించాలి. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమించేయవలసి ఉంటుంది.

- చీకటి శ్రీనివాసరావు, సిపిఎం నగర కార్యదర్శి

30 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాము...

30 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం, ప్రస్తుతం ఒంటరిగా ఉంటున్నా. పెన్షన్ కూడా వస్తుంది. మా కాలనీ రోడ్డు స్థలం మాదేనని ఎవరో వచ్చి బెదిరిస్తున్నారు. ఐదు రోజులకోసారి ట్యాంకర్‌తో పోస్తున్న నీళ్ల సరిపోవటంలేదు. కుళాయిలు ఏర్పాటు చేయాలి.

కుంచపు మహాలక్ష్మమ్మ

పట్టాలు చెల్లవంటున్నారు

అప్పట్లో ఇచ్చిన ఇంటి పట్టాలు ఇప్పుడు చెల్లవని మునిసిపాలిటీ అధికారులు చెబుతున్నారు. ఇదేం చిత్రమో అర్థం కావడం లేదు. అప్పుడు ఇంటి పట్టాలు చూసే రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు కూడా వచ్చాయి.

- కుంచపు మంగమ్మ

మాకు న్యాయం చేయాలి

మా కాలనీలో రోడ్డుకు వదిలిన స్థలం మాదని కొంతమంది వచ్చి బెదిరిస్తున్నారు. అప్పట్లో రోడ్డు వేస్తామని ఈ స్థలం చూపారు. ఇపుడు ఎవరో వచ్చి ఈ రోడ్డు స్థలం మాదని అడ్డం తగులుతున్నారు. అధికారులు మాకు న్యాయం చేయాలి.

- ఉప్పుతల్ల నారాయణమ్మ

సమస్యలు తెలుసుకుంటున్న సీపీఎం నేతలు

వేంపాడులో ప్రజా చైతన్య యాత్ర

ప్రజాశక్తి-ముండ్లమూరు

ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం పార్టీ నాయకులు వేంపాడు గ్రామంలో మంగళవారం పర్యటించారు. ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె. మాబు, కార్యవర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులుకు గ్రామస్తులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ సమస్యలు ఉన్నాయని, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, కొత్త పెన్షన్లు రాలేదని, ఉపాధి హామీ పథకంలో నాలుగు వారాల పనిచేసినా ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని, మంచినీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు సిపిఎం పార్టీ నాయకులకు వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చి పది నెలలు అవుతున్నా కొత్త రేషన్ కార్డులు, నూతన పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, ఇంటి ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు, పంట ఏడుకొండలు, బోడపాటి హనుమంతరావు, గంగినేని సత్యం, రాజా రమేష్, ఎర్రయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్‌ను సందర్శించిన సిఇఎల్ బృందం

తల్లీబిడ్డల సంరక్షణలో కేఎంసీ పాత్ర కీలకం

జిజిహెచ్‌ను సందర్శించిన సిఇఎల్ బృందం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తల్లీబిడ్డల సంరక్షణలో కంగారు మదర్ కేర్ సెంటర్ కీలక పాత్ర వహిస్తుందని కమ్యూనిటీ ఎంపర్‌మెంట్ ల్యాబ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ట్రాయ్ చున్నిగం అన్నారు. కంగారు మదర్ కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో జిజిహెచ్‌లో సౌకర్యాలను పరిశీలించేందుకు సిఇఎల్ బృందం గైనిక్, పీడియాట్రిక్స్, ప్రతిపాదిత కంగారు మదర్ కేర్ ప్రదేశాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ జమునతో కలిసి పరిశీలించారు. సిఇఎల్ టీం సభ్యులు రీసెర్చ్ డైరెక్టర్ వివేక్ సింగ్, ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రావ్య జిజిహెచ్ వైద్యులను కలిసి పలు అంశాలను చర్చించారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్, డిసిహెచ్ఎస్ డాక్టర్ సూరిబాబు, కంగారు మదర్ కేర్ నోడల్ అధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, విభాగాధిపతులు డాక్టర్ సంధ్యా రాణి, డాక్టర్ శివ రామకృష్ణ, డాక్టర్ బి.తిరుమలరావు, నర్సింగ్ సూపరింటెండెంట్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

అమృత హాస్పిటల్ అధినేత డాక్టర్ కేశవ్‌కు సేవా పురస్కారం అందజేస్తున్న దృశ్యం

డాక్టర్ కేశవ్‌కు సేవా భగవాన్ పురస్కారం

ప్రజాశక్తి-ఒంగోలు

అమృత హాస్పిటల్స్ అధినేత డాక్టర్ వి.కేశవ్‌కు శ్రీ సాయి సేవా భగవాన్ ఉత్తమ జాతీయ సేవా పురస్కారం అందజేశారు. చిలకలూరిపేట ప్రముఖ ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ ఐఎస్ఓ సర్టిఫైడ్ ఆర్గనైజేషన్ జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ పూసపాటి బాలాజీ చేతులమీదుగా సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ గత 35 సంవత్సరములుగా ఒంగోలులో పేదల డాక్టర్‌గా డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వకుండా వచ్చిన వారి ప్రాణాలు కాపాడి ప్రజలందరి మన్ననలు అందుకున్న కేశవ్‌కు ఈ పురస్కారం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. వైద్యో నారాయణో హరి అనే మాటకు న్యాయం చేస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి అవార్డు అందజేయడం చాలా విశేషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివర్తి సాయిబాబా, కొండూరి విశ్వసేన, రావూరి లక్ష్మయ్య, నూతక్కి వెంకటేశ్వరరావు, కినల శీను, టి.కన్నయ్య, గోనుగుంట్ల బ్రహ్మేంద్ర కుమార్, చోడా సిద్ధార్థ పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

అసెంబ్లీలో మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

వయోవృద్ధుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు శాసనసభలో వయోవృద్ధుల సంక్షేమంపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పింఛన్లు, వృద్ధాశ్రమాలు, ఆరోగ్య సంరక్షణ, రవాణా సౌకర్యాలు, పరికరాలు ఉపకరణాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం ఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో 25, పలు ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో మరో 119 వృద్ధాశ్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి కొత్తగా 12 వృద్ధాశ్రమాలు మంజూరు చేసినట్లు వివరించారు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న మంత్రి స్వామి

టిడిపి హయాంలోనే అంగన్‌వాడీలకు చేయూత

తెలుగునాడు అంగన్‌వాడీ డ్వాక్రా సంఘ నేతలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ హయాంలోనే అంగన్‌వాడీలకు చేయూత లభించిందని తెలుగునాడు అంగన్‌వాడీ డ్వాక్రా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గడ్డం అనంతలక్ష్మి, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి పెద్ది శెట్టి వరలక్ష్మి తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. టిడిపి హయాంలో మనోవికాస కేంద్రాలుగా పనిచేసిన అంగన్‌వాడీ కేంద్రాలు జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనలో సమస్యల వలయంలో చిక్కుకొని విలవిలలాడాయన్నారు. అంగన్‌వాడీలపై జగన్ రెడ్డి కర్కశత్వం చూపారని, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వారిని ఇబ్బంది పెట్టారన్నారు. పెన్షన్ ఈఎస్ఐ, గ్రాట్యుటీ వంటివి అమలు చేయాలని గత ఐదేళ్లగా అంగన్‌వాడీ ఉద్యోగులు గగ్గోలు పెట్టిన జగన్ రెడ్డి ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. అంగన్‌వాడీల పట్ల అత్యంత కర్కశంగా వ్యవహరించిన జగన్ ప్రభుత్వం వితంతువు, ఒంటరి, మహిళ, వికలాంగ పెన్షన్లు నిలిపివేశారన్నారు. ఎప్పుడు లేని విధంగా అంగన్‌వాడీలకు ఒకటో తేదీన వేతనాలు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షురాలు ఉప్పలపాటి నాగేంద్రమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మెహరీన్ సా బేగం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గడ్డం అనంతలక్ష్మి

సమావేశంలో పాల్గొన్న ఎంపీ మాగుంట

గృహ వ్యవహారాల సమావేశంలో పాల్గొన్న మాగుంట

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలోని కమిటీ హాలులో బుధవారం గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

17న పంచాయతీ కార్మికుల చలో విజయవాడ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, వేతన బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఈనెల 17న విజయవాడలో జరిగే మహాధర్నాలో కార్మికులందరూ పాల్గొనాలని ఎపి గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాయకులు ఎం రమేష్ పిలుపునిచ్చారు. ఒంగోలులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఎ ఇశ్రాయెల్ అధ్యక్షతన యూనియన్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సంక్షేమానికి 551, 132, 142, 680 జీఓలు ఇచ్చినప్పటికి ప్రభుత్వాలు అమలుపట్ల ఉదాసీనంగా వ్యవహరించడంతో కార్మికులకు ఉధ్యోగభద్రత లేదన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ, సెలవులు, గుర్తింపు కార్డులు వంటి సదుపాయాలు అందించటంలేదని అన్నారు. పనిచేస్తూ ప్రమాదాలకు గురైనా వైద్య సదుపాయం అందక పోవటం విచారకరమని అన్నారు. పారిశుధ్య కార్మికులు మరణిస్తే కనీసం మట్టి ఖర్చులకు నోచుకోవటంలేదని అన్నారు. ప్రమాదాల్లో మరణించినా ప్రమాధబీమా లేక కార్మిక కుటుంబాలు వీధిన పడుతున్నాయని అన్నారు. పారిశుధ్యకార్మికుల వేతనాలు ప్రభుత్వమే నేరుగా చెల్లించాలని అన్నారు. పంచాయితీ కార్మికులకు అతి తక్కువగా రూ.6వేల నుండి రూ.12వేలు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. ఈవేతనాలు కూడా 5 నుండి 23నెలలు బకాయిలు ఉంటే ఏలా బ్రతకాలని ప్రశ్నించారు. ఈ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందని అన్నారు. తక్షణమే పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వేతనాల పెంపుదల, బకాయిలకు అవసరమైన నిధులు కేటాయించాలని జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్మికుల సమస్యలపై ప్రచురించిన కరపత్రం ఆవిష్కరించారు. సమవేశంలో పంచాయితీ యూనియన్ నాయకులు ఆర్ ప్రకాశం, ఎన్ ఎలీషాలు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు

బ్యాంకు రీజినల్ కార్యాలయాలు వద్ద బ్యాంకు ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ కన్వీనర్ రాజీవ్ రతన్ దేవ్ అన్నారు. బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యుఎఫ్‌బియు (9 బ్యాంకు ఎంప్లాయిస్ ఆఫీసర్స్ యూనియన్ల సంయుక్త ఫోరం) ఆధ్వర్యంలో స్థానిక భాగ్య నగర్ 2వ లైన్‌లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ రీజనల్ కార్యాలయాల ఎదుట బ్యాంకు ఉద్యోగులు మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మేనేజ్మెంట్లను అడ్డుపెట్టుకుని బ్యాంకు ఉద్యోగులపై వేధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని కోరారు. వారంలో ఐదు రోజుల పని దినాలు అమలు, బ్యాంకులో అన్ని క్యాడర్ల ఉద్యోగాల నియామకాలు చేపట్టడంతో పాటు అన్ని కేడర్ల తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించుకుంటే 24, 25 తేదీల్లో సమ్మె చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రాజేష్ ఖన్నా, నాయకులు సుబ్బారావు, ఉమా శంకర్, షేక్ హసన్, బ్రహ్మయ్య, బ్రహ్మయ్య నాయుడు, ఏడుకొండలు, రామయ్య పాల్గొన్నారు.

రీజనల్ ఆఫీసు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

ప్రజల ప్రాణాలు కాపాడిన అలెగ్జాండర్ ఫ్లెమింగ్

• డాక్టర్ టి వెంకటేశ్వర్లు • ఘన నివాళులు అర్పించిన డిఎం హెచ్ఒ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పెన్సిలిన్ యాంటీ బయోటిక్ ఇంజెక్షన్‌తో లక్షలాది మంది ప్రాణాలను అలెగ్జాండర్ ఫ్లెమింగ్ కాపాడారని వైద్య, ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు తెలిపారు. డిఎం,హెచ్ఒ కార్యాలయంలో నోబెల్ అవార్డు గ్రహీత, జీవ శాస్త్రవేత్త అలెగ్జాండర్ ఫ్లెమింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. డిఎం,హెచ్ఒ మాట్లాడుతూ వైద్యశాస్త్రంలో అద్భుతమైన యాంటీ బయోటిక్ మందుగా పేరుపొందిన పెన్సిలిన్ పేరు చెప్పగానే అలెగ్జాండర్ ఫ్లెమింగ్ గుర్తు కొస్తారని అన్నారు. పెన్సిలిన్ కనుగొన్నందుకు 1945లో వైద్య శాస్త్రానికి నోబెల్ అవార్డు అలెగ్జాండర్ ఫ్లెమింగ్ తోపాటు హెవార్డ్ ఫ్లోరె, ఎర్నెస్ట్ చెయిన్ అనే మరో ఇద్దరు శాస్త్రవేత్తలకు ఇచ్చారని అన్నారు. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం కావటంతో సైనికులకు చికిత్సలు చేసే బృందానికి ఆయన నాయకత్వం వహించాడని చెప్పారు. గాయాలకు సూక్ష్మజీవులతో ఇన్‌ఫెక్షన్ సోకి చాలా మంది సైనికులు చనిపోవడాన్ని గమనించారని, ఫ్లెమింగ్, యుద్ధానంతరం బ్యాక్టీరియాపై పరిశోధనలు చేయగా వాటిలో భాగంగా 'స్టెఫైలో కోకి' సూక్ష్మజీవులపై పరిశోధన చేస్తుండగా ఓ రోజున చిన్న పొరపాటు జరిగిందాన్నరు. ఆ బ్యాక్టీరియా ఉన్న పాత్రలను బల్లపై పెట్టి మర్చిపోయి ఇంటికి వెళ్లిపోయాడని, మరుసటి రోజు వచ్చి చూస్తే బయటి వాతావరణం ప్రభావంతో ఓ పాత్రలో నీలి రంగులో బూజులాంటి తెట్టు (ఫంగస్) కట్టి ఉండడం గమనించారని అన్నారు. ఆ బూజు ఆశించినంతగా పాత్రలో సూక్ష్మజీవులు నాశనమై కనిపించాయని, బూజులో సూక్ష్మజీవులను చంపే పదార్థమేదో ఉందని గ్రహించారని అన్నారు. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ పరిశోధనలు చేసి చిన్న కుంచెలాగా ఉండే పదార్థాన్ని వేరు చేయగలిగాడని అన్నారు. లాటిన్‌లో పెన్సిలి యమ్‌కు చిన్న కుంచె అర్థం ఉండడంతో వీటికి 'పెన్సిలిన్' అని పేరు పెట్టారని అన్నారు. పెన్సిలిన్‌ను 1928లో కనిపెట్టగా మరిన్ని పరిశోధనలు చేసి ఓ మందుగా మార్చి వాడుకలోకి తీసుకు రావడానికి 17 సంవత్సరాలు పట్టిందన్నారు. దీంతో యాంటీబయాటిక్ యుగానికి నాంది పలికారని అన్నారు. మానవతా స్వచ్ఛంద సంస్థ కన్వీనర్, రెడ్ క్రాస్ సభ్యులు కపురం శ్రీనివాసులరెడ్డి, అలెగ్జాండర్ ఫ్లెమ్మింగ్ సేవలను కొనియాడారు. కార్యక్రములో ఎన్‌సిడి నోడల్ అధికారి డాక్టర్ భగీరధి, డిపిఎంఒ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఏఒ గీతాంజలి, మాస్ మీడియా అధికారి డి శ్రీనివాసులు పాల్గొన్నారు.

అలెగ్జాండర్ ఫ్లెమింగ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న డిఎం,హెచ్ఒ

విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేసిన నాయకులు

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

స్థానిక సెయింట్ జేవియర్స్ స్కూల్‌లోని 60మంది 10వ తరగతి విద్యార్థులకు లయన్ బిజ్జం నాగార్జునరెడ్డి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్ష అట్టలు, పాడ్స్, పెన్స్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ పిల్లలు నైతిక విలువలతో మంచి పౌరులుగా, సేవా గుణం అలవర చుకోవాలని చూచించారు. కార్యక్రమానికి జిల్లా ఎన్విరాన్మెంట్ చైర్‌పర్సన్ కల్లూరి విద్యాసాగర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ సెక్రటరీ పానుగంటి, బివి సత్యనారాయణగుప్తా, చింతా తిరుపతిరెడ్డి, మానవత సంస్థ అధ్యక్షులు, లయన్ ధనిరెడ్డి వెంకట్‌రెడ్డి, అంబటి గోవిందరెడ్డి, సెయింట్ జేవియర్స్‌స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ మైకేల్‌రాజ్ పాల్గొన్నారు.


ఓనీల ఫంక్షన్‌లో పాపారావు, డాక్టర్ లలిత సాగర్

ఓణీల వేడుకల్లో టిడిపి నేతలు

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని పోతవరంలో టిడిపి నాయకులు యెనుముల వెంకట్రావు, అంజలిల కుమార్తె అభినవ్య ఓణీల బహుకరణ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలితసాగర్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆయనతోపాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, పోతవరం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న కపురం శ్రీనివాస్‌రెడ్డి

కలెక్టర్ దృష్టికి గురుకుల విద్యార్థుల సమస్యలు

ప్రజాశక్తి-దర్శి

నగర పంచాయతీ పరిధిలోని ఎన్‌ఎస్‌పి కాలనీలోని డాక్టర్ అంబేద్కర్ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల ప్రాంగణంలో 0.50సెంట్లు స్థలాన్ని, ఇంకా ఇప్పటివరకూ ఎవరి ఆధీనంలో లేకుండా గురుకుల పాఠశాలకు అప్పచెప్పకుండా ఎందుకు పాఠశాల మధ్య ఉంటారనే విషయాన్ని కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియాను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జికూటివ్ మెంబర్, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి మంగళవారం అర్జీ ఇచ్చారు. గురుకుల పాఠశాల బాగోగుల గురించి చర్చించే దానిలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు అనుభవిస్తున్న తీరు, గురుకులంలో విద్య నభ్యసించడానికి వచ్చిన చిన్నారులకు అన్నీ తామేనని, గురువులందరూ అనుభవిస్తున్న వ్యథను కలెక్టర్‌కు పూసగుచ్చినట్లు వివరించానని కపురం శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎన్‌ఎస్‌పి కాలనీలో గురుకుల పాఠశాలే కాకుం డా దూరదర్శన్ కేంద్రం, ఎంపీపి స్కూల్, ఫైర్ స్టేషన్లలో ఇండోర్ స్టేడియం, డీఎస్పీ ఆఫీసు, వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయాలు ఉన్నాయి. అన్నీ కార్యాలయా లు బాగున్నప్పటికీ, ఏ క్లారిటీ లేక విద్యార్థుల పరీక్షల సమయంలో విషసర్పాలతో భయాందోళనకు గురవుతున్నారని కలెక్టర్‌కు తెలిపినట్లు ఆయన తెలిపారు.

ఎంఇఒపై విచారణ చేస్తున్న డిప్యూటి డిఇఒ చంద్రమౌళి

అభియోగాలపై విచారణ

ప్రజాశక్తి - కురిచేడు

కురిచేడు ఎంఇఒ2పై వచ్చిన అభియోగాలపై ఒంగోలు నుండి వచ్చిన డిప్యూటి డిఒ చంద్రమౌళి మంగళవారం స్థానిక ఎంఇఒ కార్యాలయంలో విచారణ జరిపారు. గతంలో ఎంఇఒ2పై గుర్తు తెలియని వ్యక్తులు కరపత్రాలు ప్రచురించి మండలం మొత్తం పంపిణీ చేశారు. ఆ తరువాత ఆయన మండలంలో చేసిన అవినీతి అక్రమాలపై యుటిఎఫ్ జిల్లా నాయకత్వం మండలానికి వచ్చి సమగ్ర విచారణ జరిపి పత్రికా సమావేశంలో ఎంఇఒ2పై వచ్చిన అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని విద్యా శాఖ జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులో భాగంగానే డిప్యూటి డిఇఒ చంద్రమౌళి ఆరోపణలు చేసిన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై, కార్యదర్శులు మీనిగ శ్రీనివాస్, రాజశేఖర్‌ను కలిసి ఎంఇఒ-2పై చేసిన ఆరోపణలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న సుబ్బారావును విడిగా కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఎంఇఒ2పై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపామని, సమగ్ర నివేదికను జిల్లా అధికారులకు అందచేస్తామని తెలిపారు.

రైతులతో మాట్లాడుతున్న ఎఒ కె ప్రకాశరావు

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

ప్రజాశక్తి - పీసీపల్లి

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను అందజేయనున్నట్లు ఎఒ కె ప్రకాశరావు తెలిపారు. ట్రాక్టర్లు ఉన్న రైతులు తమ ట్రాక్టర్ ఆర్‌సి పుస్తకం, భూమి పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పుస్తకంతో రైతులకు కావలసిన వస్తువులు, రైతు సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రబీ సీజన్లో సాగు చేసిన రైతులు, ఈ క్రాప్ నమోదును సరిసూచుకోవాలని అన్నారు. ఒకవేళ నమోదు కాకపోతే ఈనెల 19లోపు రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ సహాయకులకు నమోదు కానీ విషయాన్ని తెలియపర్చాలని అన్నారు. నమోదైన వాటిలో ఏమైనా తప్పులున్న, చేర్పు, మార్పులు ఉన్న వ్యవసాయ సహాయకుల ద్వారా సరిచేసుకోవాలని తెలిపారు. చినవరి మడుగులో ఈ క్రాప్ నమోదు గ్రామసభ, సామాజిక తనిఖీ మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఇఒ పుల్లయ్య, విఎఎ విజయ్ పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - రేపల్లె

ఎదల ఆరోగ్య అవసరాలకు సిఎం సహాయనిధి వరమని రెవెన్యూ శాఖ మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో మైలవరం గ్రామానికి చెందిన సురవరపు సోమయాజులు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 14,51,610 చెక్కును బాధితుడి కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయ కర్త మత్తి భాస్కర్, జనసేన నిజాంపట్నం మండల అధ్యక్షులు నరేష్ పాల్గొన్నారు.

యద్దనపూడిలో డిపిఒ పర్యటన

ప్రజాశక్తి -యద్దనపూడి

యద్దనపూడిలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్‌డబ్ల్యుపిసి షెడ్‌ను పరిశీలించారు. షెడ్‌కు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. అనంతరం ఇంటి పన్నుల వసూలుపై సక్షించారు. త్వరగా పన్నులు వసూలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ కృష్ణ, గ్రామ సర్పంచి వలేరు రేణుక బాలకోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విజన్ బిల్డింగ్‌పై శిక్షణ

ప్రజాశక్తి- భట్టిప్రోలు

ప్రతి మహిళా తప్పనిసరిగా డ్వాక్రా గ్రూపు సభ్యత్వం కలిగి ఉండే విధంగా గ్రామైక్య సంఘాలు, యానిమేటర్లు తగు చర్యలు తీసుకోవాలని ఎపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విజన్ బిల్డింగ్ పై మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో .మండల సమైక్య అధ్యక్షురాలు జాలాద ధనలక్ష్మి, వేమూరు క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్ మాచవరం రమేష్, సిసిలు హనోకు, రజిని, నరేంద్ర, అకౌంటెంట్ శిరీష పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి- వేమూరు

లలితకుమారి ఎంపిపి

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, నెలవారీ వేతనం రూ.26 ఇవ్వాలని వైసిపి వేమూరు నియోజకవర్గ అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలు భట్టిప్రోలు ఎంపిపి దావూరి వెంకట లలిత కుమారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన మాటను తప్పిన ప్రభుత్వం ఇప్పుడు అంగన్‌వాడీలకు తీరని అన్యాయం చేస్తుందని ఆరోపించారు. తమ గోడు వినిపించాలనుకున్న అంగన్‌వాడీలకు ఎక్కడికక్కడ నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. అంగన్‌వాడీల గొంతు నొక్కి, ఆందోళనలను అణిచివేయడం కూటమి ప్రభుత్వ నియంత చేష్టలకు పరాకాష్ట అని తెలిపారు. అంగన్‌వాడీలకు గ్రాట్యూటి ఇవ్వాలన్నారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లగా మార్పుచేయాలన్నారు. పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్య వహిస్తే వైసిపి తరుపున ఆందోళన చేపడుతామని ఆమె హెచ్చరించారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి- వేమూరు

వేమూరు నియోజకవర్గ పరిధిలోని చుండూరు మండలంలో దట్టమైన చెట్ల మధ్య నిర్వహిస్తున్న పేకాట స్థావరాలపై పోలీసులు దష్టి సారించారు. యడ్లపల్లి గ్రామ మారుమూల ప్రాంతాల్లో నిమ్మతోటలు మధ్య పోలీసులు కూడా వెళ్లలేని ప్రదేశాల్లో జూదరులు పేకాట స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. అయితే పోలీసులు డ్రోన్ కెమెరా సహాయంతో పేకాట స్థావరాలను గుర్తించారు. ఎస్ఐ రహిమాన్ తన సిబ్బందితో కలిసి డ్రోన్ కెమెరా సాయంతో మంగళవారం పేకాట స్థావరాలను గుర్తించారు. అనంతరం మెరుపు దాడి నిర్వహించి పదిమంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ రహిమాన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఫీజు పోరుబాటను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- వేమూరు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోన రఘు పతి

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని కోరుతూ వైసిపి అధినేత వైస్.జగన్‌మెహనరెడ్డి చేపట్టిన ఫీజు పోరుబాటలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, వైసిపి వేమూరు సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు కోరారు. ఫీజు పోరుబాటకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిచ 9 నెలలు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. పీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవు తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాపట్ల : విద్యార్థులకు అండగా వైసిపి యువత పోరు ఉద్యమాన్ని చేపట్టినట్లు మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. కోన రఘుపతి స్వగహంలో మంగళశాంర ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల వసతి గహాల ఫీజులు, ఫీజురీయింబర్స్ మెంట్ చెల్లించపోవటంతో కళాశాలల యజమాన్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.. ఫీజులు చెల్లించలేక తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు తెలిపారు. వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక వైసిపి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించికలెక్టరుకు వినతి పత్రం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగ నాగార్జున హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు కాగిత సుధీర్ బాబు,వ ఎరుప్రోలు కొండలరెడ్డి, ఉయ్యూరు లీలా శ్రీనివాసరెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య. సోహిత్, కోకి రాఘవరెడ్డి, కటికల యోహెషువా, జోగి రాజా పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

ఎపి బాలల పరిరక్షణ కమిషన్ మెంబరు బత్తుల పద్మావతి

ప్రజాశక్తి -పర్చూరు

ప్రభుత్వ గురుకుల, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఎపి బాలల పరిరక్షణ కమిషన్ మెంబరు బత్తుల పద్మావతి ఆదేశించారు. పర్చూరులోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం భోజనశాలను పరిశీలించారు. స్టాకు రికార్డులు పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌లో ఉన్న దానికి, నిల్వ నిత్యవసరాలకు మధ్య తేడాను గుర్తించారు .డ్రమ్ములో ఉన్న బెల్లానికి చీమలు పట్టి ఉండడాన్ని గమనించి ఇలాంటి ఆహారాన్ని మీరు మీ పిల్లలకి పెడతారా అని ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి రెసిడెన్షియల్ పాఠశాలపై తమకు ఫిర్యాదు వస్తున్నట్లు తెలిపారు. పిల్లల్ని తిడుతూ కొడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని మానుకోవాలని సూచించారు. పిల్లల్ని గతిలేక మీరు ఇక్కడకు వస్తున్నారని పేర్కొనడం తప్పని చెప్పారు. విద్యార్థులకు అపరిశుభ్ర వాతావరణ భోజనాలు పెట్టడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రిన్సిపల్ కు షోకాజు నోటీసు ఇవ్వాలనిపై అధికారులకు సిఫార్సు చేసినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో తహల్దార్ బ్రహ్మయ్య , సిడిపిఒ జి సుభద్ర, పర్చూరు ఎంఇఒ-2 వెంకట్రామయ్య, జిల్లా బాలల సంరక్షణ అధికారి పి. పురుషోత్తమరావు, ఎఎస్ఐ సురేష్ రెడ్డి, సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఏకాంబరేశ్వర రావు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీను నాయక్ పాల్గొన్నారు.

పండ్లతోటల పెంపకంతో అధిక లాభాలు

ప్రజాశక్తి - పంగులూరు

నిమ్మకాయలను పరిశీలిస్తున్న అధికారులు

ఉపాధి హామీ చట్టం ద్వారా పండ్లతోటల పెంపకం ద్వారా అధిక లాభాలు వస్తున్నట్లు ఎపిఎ కె.సంతోషం తెలిపారు. మండల పరిధిలోని ముప్పవరం గ్రామంలో ఇంటూరి గోవిందమ్మ సాగు చేసిన నిమ్మ తోటను జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథకం సంచాలకులు విజయలక్ష్మి ఆదేశాల మేరకు ప్లాంటేషన్ మేనేజర్ కిరణ్‌తో కలిసి ఎపిఒ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎపిఒ మాట్లాడుతూ ఇంటూరి గోవిందమ్మ ఉపాధి హామీ చట్టం ద్వారా అర ఎకరం భూమిలో నిమ్మ తోట సాగు చేసినట్లు తెలిపారు. అర ఎకరం భూమికి రూ.67 వేల రూపాయలు ఎస్టిమేషన్ వేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు రూ.48 వేల రూపాయలు మంజూరు చేసినట్లు ఎలిపారు. ఆ రూ. 48 వేల రూపాయలతో గోవిందమ్మ నిమ్మ తోటలో అంతర్గత పంటగా మినుము పంటను సాగు చేసినట్లు తెలిపారు. రెండున్నర క్వింటాళ్ల మినుములు దిగుబడి వచ్చినట్లు తెలిపారు. నిమ్మకాయల ద్వారా వారానికి రూ.7 వేల ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

శింగరకొండ తిరునాళ్లపై సమీక్ష

ప్రజాశక్తి అద్దంకి

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండ తిరునాళ్ల బుధవారం నుంచి ప్రారంభం కానుంది. అందులో భాగంగా దేవస్థానం సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి మదమంచి తిమ్మనాయుడు అధ్యక్షతన కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చీరాల ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు, డిఎస్‌పి ఎండి మోయిన్, అద్దంకి తహశీల్దారు శ్రీచరణ్, ఎంపిడిఒ సింగయ్య, సిఐ ఆరాధ్యుల సుబ్బరాజు, విద్యుత్ ఇఇ నల్లూరి మస్తాన్ రావు, ఎక్సైజ్, అగ్నిమాపక శాఖ అధికారులు, వైద్య శాఖ సిబ్బంది వివిధ అంశాలపై చర్చించారు. స్వామివారి దర్శనం కోసం క్యూ లైన్లు ఏర్పాటు, పిల్లలకు పాలు, భక్తులకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ అధికారులకు సూచించారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇంటి పన్నులు వసూలు చేయాలి

ప్రజాశక్తి-పర్చూరు

ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి కెఎల్. ప్రభాకర్ రావు తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల తో ఇంటి పన్ను వసూళ్లపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఒ మాట్లాడుతూ ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలన్నారు. వేసవికాలాన్ని దష్టిలో పెట్టుకొని గ్రామాల్లో నీటి ఎద్దడి తలెఎత్తకుండా చూడాలన్నారు. ఎస్‌డబ్ల్యుపిసి షెడ్లను రిపేర్ చేయించి వినియోగంలోకి తేవాలన్నారు. ప్రతిరోజు ఇళ్ల నుంచి తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరు సేకరించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ ప్రద్యుమ్న కుమార్, ఇఒపిఆర్‌డి కె.సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు సన్మానం

ప్రజాశక్తి - పంగులూరు :

రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్‌షిష్‌కు మండలంలో 60 మందిని చేర్చినట్లు తెలిపారు. తహశీల్దారు పి.సింగారావు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు ఆదేశాల మేరకు 60 మందిని చేర్చినట్లు ఆయన తెలిపారు. ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.1100 వంతున రూ.66 వేలు సేకరించి నగదును ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి జమ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల మేనేజింగ్ కమిటీ నెంబర్ దాసరి ఇమ్మానియేల్ తహశీల్దారును మంగళవారం సన్మానించారు.

ఫీల్డ్ స్కూల్ సందర్శన

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని పుల్లరిపాలెం, బొచ్చులవారిపాలెం, ఊటుకూరు సుబ్బయ్యపాలెం గ్రామాల్లో నిర్వహిస్తున్న రైతు క్షేత్ర పాఠశాల ఫార్మర్ ఫీల్డ్ స్కూల్‌ను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై.రామకష్ణ మంగళవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉన్న పథకాలు గురించి వివరించారు రైతులకు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ రావాలంటే ఫార్మర్ రిజిస్టర్ చేయించుకో వాలన్నారు. రైతులకు వ్యవసాయ కిట్లుఅందజేశారు.ఈ కార్యక్రమంలో విజయవాడ కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం సైంటిస్టులు డిప్యూటీ డైరెక్టర్ ఎస్‌హెచ్.మనోజ్ పూరి గోస్వామి, డాక్టర్ టి.ప్రేమ రంజితం ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఐ కాశీ విశ్వనాథ్, ఎఇఒఎస్ ఎం.జస్వంత్ ఇశ్రా, ఎం.గోపి కష్ణ, విఎఎస్ సెరెనా ,కుసుమ ,కావ్య ,రుఫీయ, మనీషా, యశోద పాల్గొన్నారు

చిల్లచెట్లతో నిండిపోయిన శ్మశాన వాటిక

శ్మశాన వాటికలో చిల్ల చెట్లు..

ప్రజాశక్తి- భట్టిప్రోలు

భట్టిప్రోలు హిందూ శ్మశాన వాటికలో ముళ్ల చెట్లు ఏపుగా పెరిగాయి. దీంతో అక్కడ కార్యక్రమాలు నిర్వహించుకొనేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. సుమారు పదివేల మంది జనాభా కలిగిన భట్టిప్రోలులో హిందూ శ్మశాన వాటికనే వినియోగించుకుంటారు. శ్మశాన వాటికలో పిచ్చి చెట్లు పెరిగిపోయి దహన సంస్కారాల సమయంలో తీవ్ర ఆటంకంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజలు స్పందించి శ్మశాన వాటిలో ఏపుగా పెరిగిన పిచ్చి చెట్లను తొలగించి దహన సంస్కారాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుచున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి కోటా శ్రీనివాసరావును వివరణ కోరగా శ్మశాన వాటిలో ముళ్ళ చెట్ల విషయం తన దష్టికి రాలేదని, తక్షణమే జెసిబితో వాటిని తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని ఆయన తెలిపారు.

కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్న ఎపిఎన్జీవో అసోసియేషన్ నేతలు

మరుగుదొడ్ల సమస్యతో ఇబ్బందులు

కలెక్టర్‌కు ఎపిఎన్జీవో అసోసియేషన్ మహిళా విభాగం విజ్ఞప్తి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా కలెక్టరేట్‌లో మహిళా ఉద్యోగులు మరుగుదొడ్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ఎపి ఎన్జీవో అసోసియేషన్ మహిళా విభాగం నేతలు కలెక్టర్ తమీమ్ అన్సారియాకు విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు సహకరించిన కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియాను ఎపి ఎన్జీవో అసోసియేషన్ మహిళా విభాగం నేతలు మంగళవారం నాడు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను ఎపి ఎన్జీవో అసోసియేషన్ ప్రకాశం జిల్లా మహిళా విభాగం ఛైర్మన్ కుంచాల కోటేశ్వరమ్మ, కన్వీనర్ సిహెచ్ శిరీష, రాష్ట్ర కన్వీనర్ పి. మాధవి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ మహిళా వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎన్జీవో సంఘ నాయకులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. మహిళా నేతలు మాట్లాడుతూ కలెక్టరేట్‌లో మరుగుదొడ్ల సమస్య ప్రస్తావించగా.. స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం నాయకులు అంజనాదేవి, రత్నరాణి, నారాయణమ్మ, షమ్మీ, మల్లిక, కిరణ్మయి, సంతోష కుమారి, శోభారాణి, గాలెమ్మ, సునీలకుమారి, స్వర్ణలత, జయమ్మ, తులసి, కవిత, అలేఖ్య, మస్తాన్‌బి, జ్యోతిశ్రీ, మహేశ్వరి, యశోద, పాపమ్మ, దేవమ్మ, హరిత, చైతన్య పాల్గొన్నారు.

మహిళా సంక్షేమం కోసం కృషి

పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మహిళలను ఆర్థికంగా వద్ధిలోకి తెచ్చి వారి కాళ్లపై నిలబడేలా డ్వాక్రా సంఘాలను సిఎం చంద్రబాబు ఏర్పాటు చేసి మానసిక స్థైర్యాన్ని పెంపొందించారని టిడిపి జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల కోసం అనేక పథకాలను రూపొందించిందని మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత కోసం వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని అనేక పథకాలు, కార్యక్రమాలను ప్రారంభించిందన్నారు. వ్యవసాయ ఆధారిత, తయారీ యూనిట్లు, సేవా రంగం, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసిందన్నారు. మహిళలు, పిల్లల భద్రత కోసం సిఎం చంద్రబాబు శక్తి బృందాలను ప్రారంభించారని, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, చిన్నారులపై వేధింపులను నిరోధించడమే ప్రధాన లక్ష్యంగా శక్తి బందాలు పనిచేస్తాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 50 వేల మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారన్నారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇప్పించడంతో పాటు వారికి ఉచితంగా మిషన్లు పంపిణీ చేస్తామన్నారు. కుట్టులో ఆధునిక శిక్షణా తరగతులు నిర్వహించి మహిళల స్వయం ఉపాధికి ప్రభుత్వ పరంగా తోడ్పాటును ప్రభుత్వం అందించనుందన్నారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి సంబంధించి ఫ్లిప్‌కార్ట్ సంస్థతో ఒప్పందం కుదిరిందన్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులపై మహిళలకు వ్యాపార శిక్షణ అందించేందుకు డ్వాక్రా క్యాటలిస్ట్ మేనేజ్మెంట్ సర్వీస్ తో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. ఈ ఒప్పందంతో మహిళలకు ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో చేయూత అందించనుందన్నారు.

కనిగిరి అభివృద్ధికి సహకరించాలి

సిఎంకు ఎమ్మెల్యే ఉగ్ర వినతి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి నియోజకవర్గ అభివృద్ధిని దష్టిలో ఉంచుకొని ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని సిఎం చంద్రబాబునాయుడును కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మంగళవారం కోరారు. నియోజకవర్గ సమస్యలు తెలియజేసి నిధులు కేటాయించాలని కోరారు. ఫ్లోరోసిస్ సమస్యకు పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు హాస్టల్ సదుపాయాలు మెరుగుపరచాలని, ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధికి నిధులు కేటాయించాలని, డయాలసిస్ సెంటర్ ఆధునీకరణకు చర్యలు తీసుకుని నిధులు కేటాయించాలని కోరారు. ఎంజెపి, బీసీ వెల్ఫేర్ హాస్టల్‌కు శాశ్వత భవనం నిర్మాణం చేపట్టేందుకు నిధులు కేటాయించాలని కోరారు. స్పందించిన సీఎం అభివద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధుల

సిఎంకు అర్జీ ఇస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

కేటాయింపునకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అంగీకారం తెలిపినట్లు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు.

జిల్లాకు రెండు సోలార్ విద్యుత్ ప్లాంట్లు

- ‘అల్ట్రా మెగా’ ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం..
- ఒక్కో ప్లాంటుతో 1000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి
- దొనకొండ, సిఎస్‌పురం మండలాల్లో ఏర్పాటుకు ప్రతిపాదన
- అసెంబ్లీలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి ప్రకటన

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అసెంబ్లీలో మంగళవారం నాడు జిల్లాకు రెండు వరాలు ప్రకటించారు. జిల్లాలో రెండు అల్ట్రా మెగా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి గొట్టిపాటి ఈ విషయాన్ని ప్రకటించారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి రాయలసీమ తర్వాత ప్రకాశం జిల్లాలోనే అనుకూలంగా ఉందని మంత్రి చెప్పారు. దొనకొండ మండలం రుద్రసముద్రం, సిఎస్‌పురం మండలంలోనూ వీటిని నెలకొల్పడానికి అనుకూలంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఒక్కో ప్లాంటుకు 5500 ఎకరాల భూమి అవసరమని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఇక ఒక్కో ప్లాంటు నుంచి వెయ్యి మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని మంత్రి వెల్లడించారు. భూ కేటాయింపులకు సంబంధించి ఇప్పటికే జిల్లా కలెక్టర్ నుంచి నివేదికను కోరినట్లు వెల్లడించారు. జిల్లాలో ఏర్పాటు చేయతలపెట్టిన ఈ రెండు ప్లాంట్ల నుంచి 2 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. దొనకొండ మండలంలో ప్రతిపాదించిన ప్రాంతమంతా పరిశ్రమల కారిడార్ కింద ఉంది. ఇప్పటికే అక్కడ 2 వేల ఎకరాల భూమిని సేకరించి ప్లాంట్లుగా పెట్టారు. ఇంకా పరిశ్రమలు రాలేదు. రుద్రసముద్రం వద్ద ప్రభుత్వ బంజరుభూమి వేలాది ఎకరాల్లో ఉంది. ఇక్కడ ఎండల తీవ్రత కూడా ఎక్కువగానే ఉంది. ఈ ప్రాంతంలో సోలార్ వ్యవస్థకు అనుకూలంగా ఉంటుంది. ఎందుకంటే ఈ భూమిని ఇప్పటికే సేకరించాలని నిర్ణయించారు. అక్కడ పరిశ్రమలు పెట్టడానికి ఎవరూ ముందుకు రానందున వాటిని ఎప్పటిలాగే రైతులు పశువులను మేపుకోవడానికే వాడుకుంటున్నారు. దొనకొండ ప్రాంతంలో ఏర్పాటు కానున్న సోలార్ విద్యుత్ కేంద్రం వల్ల ఉపాధి పెరగనుంది. రెండో ప్లాంటు సిఎస్‌పురం మండలానికి కేటాయించారు. ఇక్కడ గతంలోనూ సోలార్ ప్లాంటు ఏర్పాటుకు ప్రతిపాదన వచ్చినా ముందుకు సాగలేదు. ఆ వ్యవహారాన్ని అప్పటి పాలకవర్గం సీరియస్‌గా తీసుకోలేదు. ప్రస్తుత విద్యుత్‌శాఖ మంత్రి ఉమ్మడి ప్రకాశంజిల్లాకు చెందిన నేత కావడంతో తనకు అవకాశం ఉన్న మేరకు జిల్లాకు రెండు సోలార్ ప్లాంట్లను కేటాయించారు. వీటి వల్ల జిల్లాలో ఉపాధి అవకాశాలతో పాటు పారిశ్రామిక అభివృద్ధి కూడా ఆయా ప్రాంతాల్లో మొదలు కానుంది. కనిగిరి నియోజకవర్గంలో గతంలో రిలయన్స్ సంస్థ బయో ఇంధన పరిశ్రమ పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వంలో ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పుడు సిఎస్‌పురం వద్ద సోలార్‌ప్లాంటు ఈ నియోజకవర్గానికి మరో వరం. ఈ ప్లాంట్లను రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024తో వీటిని చేపడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి గొట్టిపాటి కూడా అసెంబ్లీలో చెప్పారు. ఈ పాలసీ కింద 7.5 లక్షల మందికి ఉపాధి దొరుకుతుందని, 100 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు మంత్రి వెల్లడించారు. గతంలోనే వీటి ప్రతిపాదన ఉన్నందున అధికారులు కూడా భూసేకరణ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది.

విశాఖ ఉక్కును రక్షించుకుందాం..

- 14న సంఘీభావ కార్యక్రమం
- వామపక్షాలు, అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ల పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

విశాఖ ఉక్కు పరిరక్షణకు ఉద్యమం కొనసాగించవలసి ఉంటుందని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు. మంగళవారం నాడు వామపక్షాలు, అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం సిపిఐ కార్యాలయంలో జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కుని రక్షించుకోవాలంటే గతంలో చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకొని ప్రజల్ని కదిలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లా

మాట్లాడుతున్న వామపక్షాల నాయకులు

డుతూ విశాఖ ఉక్కుని రక్షించుకోవడానికి 1400 రోజులకు పైగా పోరాటం కొనసాగుతుందని గుర్తు చేశారు. పోరాట స్ఫూర్తితో ఈ నెల 14 తేదీన ఉదయం 10 గంటలకు ఒంగోలు సాగర్ సెంటర్లో నిర్వహించనున్న సంఘీభావ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు,జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, నగర ఉపాధ్యక్షులు దామా శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు శ్రీరామ శ్రీనివాసరావు, ఐఎఫ్ టియు జిల్లా కార్యదర్శి ఆర్ మోహన్, జిల్లా కార్యదర్శి ఎంఎస్.సాయి, సిపిఐఎంఎల్ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

పోతురాజు కాలువలో పూడిక తొలగించాలి

- దోమల బారి నుండి కాపాడాలి..
- ప్రజాచైతన్య యాత్రలో సమస్యలు విన్నవించిన స్థానికులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పోతురాజు కాలువలో పూడిక తొలగించాలని స్థానిక ప్రజలు సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ఎదుట తమ సమస్యలను విన్నవించారు. దోమలు విపరీతంగా ఉన్నాయని పేర్కొన్నారు. 25 ఏళ్లుగా చైతన్య కాలనీ, జయప్రకాష్ కాలనీలలో నీళ్ళ పైప్ లైన్, రోడ్లు, కాలువలు లేక అసౌకర్యాల మధ్య మగ్గుతున్నట్లు తెలిపారు. ప్రజా చైతన్య యాత్ర మూడో రోజైన మంగళవారం నాడు నగరంలోని సత్యనారాయణపురం, బాలకృష్ణాపురం, కరవదివారి వీధి, 60 అడుగుల రోడ్డు, చంద్రయ్య నగర్, నెహ్రూనగర్ ఎక్స్‌టెన్సన్, జయప్రకాష్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, చైతన్య కాలనీ , శ్రీరామ్ కాలనీ, మారుతీ నగర్, తదితర ప్రాంతాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు వై సిద్దయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం ఒకటే మార్గం అని తెలిపారు. జిల్లా

ప్రజాచైతన్య యాత్రలో భాగంగా కాలనీల్లో పర్యటిస్తున్న సిపిఎం నేతలు

కేంద్రమైన ఒంగోలులో ప్రజలు ఇన్ని సమస్యలు ఎదుర్కోవడం చూస్తుంటే జిల్లా అభివద్ధి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందన్నారు. కనీస అవసరాలైన మంచినీరు అందించలేకపోవడం పాలకుల వైఫల్యానికి నిదర్శనమన్నారు. నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ సత్యనారాయణపురం ఎంపియుపి పాఠశాల నిర్మాణం ఈ వేసవిలోనే పూర్తి చేసి, ఈ ప్రాంత విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. పోతురాజు కాలువ పక్కనే ఉన్న కాలనీలన్నీ మురుగు తో తీవ్రమైన దోమల సమస్యలు ఎదుర్కొంటున్నారని తక్షణమే పోతురాజు కాలువ లో ఉన్న చెత్తను, జమ్మును తొలగించి మురుగు పారటానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. యాత్రలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కంకణాల రమాదేవి, వి బాలకోటయ్య, నగర పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు జి.రమేష్, నాయకులు తంబి శ్రీనివాసులు, హుస్సేన్, సిహెచ్ వినోద్ టి మహేష్, బివి రావు, జి ఆదిలక్ష్మి, రాజేశ్వరి, కె ఎఫ్ బాబు, దారా వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.